క్లుప్తంగా

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

హానర్ హెచ్‌ఆర్ మేనేజర్ సుభాష్‌రెడ్డి.



గుండ్ల చునూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేస్తున్న సుభాష్‌రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రతీ ఏటా సహాయమందిస్తున్నట్లు హానర్ పరిశ్రమ హెచ్ ఆర్ మేనేజర్ సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ పల్పనూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్స్, రెం డు జతల యూనిఫారమ్స్ అందించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ...కొ న్నేళ్లుగా పలు గ్రామాల్లో చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో పరిశ్రమ ప్రతినిధులు లక్ష్మీనారాయ ణవిష్ణుతోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అన్నదానం



ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సంగారెడ్డి: అన్నదానం కంటే మించిన సేవ ఈ లోకంలో మరొకటి లేదని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీ ఘట్టమనేని బాబు రావ్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ఆధ్వర్యంలో బుధవారం సం గారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 200 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్య క్షుడు రామకృష్ణారెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ విజయేం దర్‌రెడ్డి, రామప్ప, హన్మంత్‌గౌడ్, శ్రీనివా స్‌గౌడ్, జార్జ్ మ్యాథ్యూ, మాణిక్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి



పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ పుష్ప అన్నారు. బుధవారం డివి జన్ పరిధిలోని 12వ బ్లాక్‌లో జరుగుతున్న అం డర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలిం చి మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుం డా పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. పనులు జరిగే సమయం లో ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు మహేందర్‌రెడ్డి, సత్యనారయణ, ఆశోక్, సురేందర్, యాదయ్య, అరుణ్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికశాఖ అధికారిపై విచారణ



విచారణ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రావు

నారాయణఖేడ్: ఖేడ్ కార్మికశాఖ అధికారి గిరిరాజ్‌పై వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులపై ఆశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రావు బుధ వారం కార్యాలయంలో విచారణ నిర్వహిం చారు. కార్మిక శాఖ కార్డుగల లబ్ధిదారులు ఆయా పథకాలకు సంబంధించి తమకు పథకాలు మంజూరీ కావడంలేదని గతనెల 18న కార్యాలయం ఎదుట ఆందోళన చేప ట్టారు. తదనంతరం కార్మికశాఖ అధికారి గిరి రాజ్‌ను ఉన్నతాధికారులు సెలవుపై పంపినట్లు తెలిసింది. కాగా, బుధవారం డిప్యూటీ కమిషనర్ లబ్ధిదారులతో వివరాలు సేకరిం చారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని ఆయన వెల్లడించారు.

పంటల సంరక్షణపై అవగాహన

ఝరాసంగం(జహీరాబాద్): రైతులు సాగు చేసిన పంటల సంరక్షణపై మల్లారెడ్డి యూనివ ర్సిటీ విద్యార్థులు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని కుప్పానగ ర్‌లో పంట పొలాలను సందర్శించి అవగా హన కల్పించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో నాల్గవ సంవత్సర వ్యవ సాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాధికారతకు శిక్షణాలయం

- వనితలకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణనిస్తున్న దుర్గాబాయి మహిళాభివృద్ధి సంస్థ
- ఇప్పటివరకు 10,928 మందికి ట్రైనింగ్



శిక్షణ పొందుతున్న మహిళలు



దుర్గాబాయి మహిళా నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ

సంగారెడ్డి టౌన్: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి పొందేందుకు వీలుగా వారికి వివిధ రం గాల్లో ఉచిత ఎన్నో ఏళ్ల నుంచి ఉచితంగా శిక్షణని స్తోంది దుర్గాబాయి మహిళా నైపుణ్యాభివృద్ధి సం స్థ. ఉమ్మడి జిల్లాలోని మహిళల కోసం సంగారెడ్డి పట్టణంలో 1992లో ఈ సంస్థను పది ఎకరాల విస్తీ ర్ణంలో ప్రారంభించారు. ప్రతీ ఏటా వివిధ రకాల ఉచిత శిక్షణనిస్తూ శిక్షణతోపాటు ఉపాధిని కల్పిస్తోంది. దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో పదవ తరగతి నుంచి మొదలుకుని పై తరగతులు చదివిన బాలికలకు, మహిళలకు హాస్టల్లో వసతి కల్పించి శిక్షణలను తీసుకుంటు న్నారు. నిరుపేద మహిళలకు దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రంలో టైలరింగ్, మగ్గం, కమ్యూనికే షన్, హెల్త్ వంటి రంగాల్లో ఉచితంగా శిక్షణనిస్తు న్నారు. సంస్థ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివ రకు 10,928 మంది శిక్షణ పొందారు. ఎంతోమంది స్వయం ఉపాధితోపాటు ఉద్యోగాలు పొందారు. ప్రతీ మహిళకు ఆత్మవిశ్వాసం అందిస్తూ, శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూడా మహిళా ప్రాంగణ అధికారులు కృషి చేస్తున్నారు.

బ్యూటీ పార్లర్ నడిపిస్తున్నాను



ఇక్కడ 2002లో బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణను తీసుకున్నాను. అనంతరం సొంతంగా బ్యూటీ పార్లర్ ను ప్రారం భించాను. మరికొందరికి ఉపాధిని కూడా కల్పిస్తున్నాను. సొంతంగా పార్లర్ పెట్టి 20 ఏళ్ల నుంచి సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నాను.

– మౌనిక, సంగారెడ్డి

హాస్టల్ వార్డెన్‌గా చేస్తున్నా



కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సంగారె డ్డిలోని మహిళా ప్రాంగ ణంలో సెక్యూరిటీ సూప ర్‌వైజర్‌గా శిక్షణ తీసుకు న్నాను. అనంతరం కొన్ని నెలల్లోనే ఉద్యోగాన్ని పొందాను. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రిలోని హాస్టల్‌లో వార్డెన్‌గా చేస్తున్నాను.

– మల్లీశ్వరి, సంగారెడ్డి

సద్వినియోగం చేసుకోవాలి



ఈ సంస్థ నిరుద్యోగ మహిళలకు ఎంతోగానో ఉపయోగ పడుతుంది. వివిధ రకాల కోర్సులను ఉచి తంగా అందజేస్తూ ఉపాధి కల్పిస్తోంది. మహిళలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

–లలిత కుమారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి

సిగాచీ బాధితులను ఆదుకోండి



పరిశ్రమ ఎదుట కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

పటాన్‌చెరు: పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మికు లకు సంతాపంగా బుధవారం రాత్రి బీఆర్‌ఎస్ శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పరిశ్ర మలో ప్రమాదం జరిగి 30 రోజులు గడుస్తున్నా, బాధిత కుటుంబాలకు ఇస్తామన్న రూ. కోటి పరి హారం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. బాధిత కుటుంబాలకు బీఆర్‌ఎస్ అండగా నిలుస్తుందని, వారికి నష్టపరిహారం చెల్లించే వరకు పోరాడుతుం దని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు మేరాజ్ ఖాన్, మాణిక్ యాదవ్, రామకృష్ణ ముదిరాజ్, మొబైల్ అసోసియేషన్ సభ్యులు నరేందర్‌రెడ్డి, అహ్మద్, భూపాల్, నర్సో తంరెడ్డి, దీపక్, ఎస్ఆర్‌కె యువసేన సభ్యులు, షకీల్, సల్మాన్, సాయికుమార్, దుర్గాసాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

న్యాల్‌కల్(జహీరాబాద్): బీజేపీ మండల కార్యవ ర్గాన్ని బుధవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. రేజింతల్ గ్రామ శివారులో గల సిద్ధివినాయక ఆలయం ఆవరణంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యాక్షులుగా సతీష్ మహారాజ్, రేఖా లక్ష్మి, సునీతారెడ్డి, మధు సూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రాహుల్, భీమన్న, కార్యదర్శులుగా శ్రీకాంత్, నవీన్‌కుమార్, అరవింద్, కోశాధికారిగా రూపా పాటిల్, మండల ఆర్గనైజర్‌గా సతీష్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వీరారెడ్డి, శ్రీధర్, మహేష్, పాండు తదితరులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను నాయకులు శాలువాలు, పూల మాల లతో ఘనంగా సన్మానించారు.

జోగిపేట పోస్టాఫీసును పునర్నిర్మించండి



కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న జోగినాథ్

జోగిపేట (అందోల్): జోగిపేటలోని పోస్టాఫీస్ భవనం నిర్మించాలని జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జోగిపేట రైల్వే సాధన సమితి కన్వీనర్ గంగా జోగి నాథ్ గుప్తా కేంద్ర పోస్టల్ టెలీకమ్యూనికేషన్ల శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశే ఖర్‌ను కోరారు. బుధవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో జోగినాథ్ దంపతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. 90 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కార్యాలయం ద్వారా ప్రతి నిత్యం వందలాది మంది వృద్ధులు కేంద్ర, రాష్ట్ర పింఛన్లు మనీ ట్రాన్స్‌ఫర్, పోస్టల్ బీమా, ఆధార్ నమోదు తదితర సేవలు పొం దుతున్నారని మంత్రికి వివరించారు. పోస్టల్ భవనం నేడు శిథిలావస్థకు చేరిందని పెచ్చు లూడి పడుతోందని తెలియజేశారు.

సబ్ కలెక్టర్‌కు సన్మానం



సబ్ కలెక్టర్ ఉమాహారతిని సన్మానిస్తున్న వివిధ సంఘాల బాధ్యులు

నారాయణఖేడ్: ఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఉమా హారతి నియామకమైన సందర్భాన్ని పురస్క రించుకుని ఆమెను సన్మానించారు. బుధ వారం స్థానిక కార్యాలయంలో వివిధ సం ఘాల బాధ్యులు, నాయకులు, అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చి పుష్పగుచ్ఛం, జ్ఞాపికలను అందజేసి అభి నందనలు తెలిపారు. సన్మానించిన వారిలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అం జాగౌడ్, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా సమన్వయకర్త నరేందర్, గోవింద్‌నాయక్, గృహనిర్మాణ శాఖ అధికారులు ఉన్నారు.

పెన్నార్ యాజమాన్య మొండి వైఖరి విడనాడాలి

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య



పటాన్‌చెరు టౌన్: పెన్నార్ పరిశ్రమ యజమాన్యం మొండి వైఖరి విడనాడాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.రాజయ్య డిమాండ్ చేశారు. కారి ్మకులను బెదిరింపులకు గురిచేయడం, వారిని బదిలీ చేస్తామని లేఖలు ఇవ్వడం వంటి నియంత చర్యలని వెంటనే మానుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరిం చారు. పటాన్‌చెరులో ఆయన విలేకరులతో మాట్లా డుతూ..అధికార యూని యన్ యాజమాన్యంతో కుమ్మక్కయి, ప్రతిపక్ష కార్మిక నాయకులకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం ఎంత వరకు సమం జసం అన్నారు. పరిశ్రమలో జరిగిన వేతన ఒప్పందం గురించి వాస్తవాలు మాట్లాడితే కూడా షోకాజ్ లెటర్లు ఇస్తారా అని నిల దీశారు. ఈ వైఖరి విడనాడకపోతే కార్మిక శాఖ అధి కారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

అటవీ భూముల్లో చెట్ల నరికివేత



ఔరంగ్‌నగర్ గ్రామ సమీపంలో నరికివేసిన చెట్లు

జహీరాబాద్ టౌన్: అటవీ భూముల్లోని చెట్లను అక్ర మార్కులు యథేచ్ఛగా నరికివేస్తున్నారు. అయినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మొగు డంపల్లి మండలం ఔరంగ్‌నగర్ గ్రామస్తులు ఆరో పించారు. బుధవారం గ్రామస్తులు అటవీ ప్రాం తాన్ని సందర్శించి నరికివేసిన చెట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొంత మంది అటవీ భూములను పర్యవేక్షించా ల్సిన అటవీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రించడంతో పచ్చని చెట్లు నరికివేతకు గురవుతు న్నాయన్నారు. అటవీ భూమి కబ్జాకు గురవుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందిం చడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణం పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి

పూజలు చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

హత్నూర (సంగారెడ్డి): హత్నూర మండలం దౌల్తాబాద్ కాసాల గ్రామ శివారులోని రాయగడ చింతల్ వీర హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పుణ్యాహ వచనం శంకుస్థాపన భూమి పూజ వేద పండితులు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు మాజీ చైర్మ న్ దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి తన వంతు సహకరిస్తానని ఆలయ నిర్వాహకులకు వారు తెలి పారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిరు మల సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఆలయ నిర్మాణం పనుల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధర్మమార్గమే మోక్ష మార్గం

కాశీ జగద్గురు చంద్రశేఖర్ శివాచార్య



చంద్రశేఖర్ శివాచార్య పాదపూజలో ఎమ్మెల్యే సతీమణి, మాతృమూర్తి, కుటుంబ సభ్యులు

నారాయణఖేడ్: ధర్మ మార్గమే ప్రతి ఒక్కరికీ మోక్ష మార్గమని కాశీ జగద్గురు చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి అన్నారు. మొట్టమొదటి సారిగా బుధవారం కాశీ జగద్గురు ఖేడ్‌కు రావడంతో జం గమ లింగాయత్ సమాజ్ బాధ్యులు స్వాగతం పలి కారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి గృహాన్ని సందర్శించగా ఎమ్మెల్యే సతీమణి అనుపమారెడ్డి, మాతృమూర్తి గాలెమ్మ, సోదరులు సుధాకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాద పూజ నిర్వహించి స్వామి ఆశీస్సులు పొందారు. బద్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి డా.సిద్దే శ్వర్ స్వామి, పంచగామ పీఠాధిపతి కాశీనాథ్ బాబా, ధనశ్రీ పీఠాధిపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు శం కరయ్యస్వామి, సిద్ధయ్యస్వామి, విజయ్‌కుమార్ స్వామి, మన్మథకిషోర్ స్వామిజీకి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

ఇళ్ల పథకం సద్వినియోగం చేసుకోవాలి

హౌసింగ్ డీఈ మాధవరెడ్డి



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న మాధవరెడ్డి, ఉమ తదితరులు

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని లబ్ధి దారులు సద్వినియోగించుకోవాలని హౌసింగ్ డీఈ మాధవరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 1,3,5,11 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ మంజూరు ప్రొసీడింగ్ కాపీలను బుధ వారం అందజేసి ఇంటినిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ...సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన మహిళలకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం మంజూరవుతుంద న్నారు. లబ్ధిదారులందరూ నిబంధనల మేరకు ఇం దిరమ్మ ఇళ్లు నిర్మించుకుని ప్రభుత్వ లక్ష్యం నేరవే ర్చాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాం గ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సోషల్ జస్టిస్ కమిషన్ మండల అధ్యక్షురాలిగా ప్రవీణకుమార్



నియామకపత్రం అందుకుంటున్న ప్రవీణకుమార్

రాయికోడ్(అందోల్): నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాయికోడ్ మండల మహిళా అధ్యక్షురాలిగా పీపడ్‌పల్లి గ్రామానికి చెందిన మన్నూరు ప్రవీణకుమార్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో జాతీయ, రాష్ట్రస్థాయి నాయకుల సమావేశంలో మండల అధ్యక్షురాలిని నియమించినట్లు పేర్కొన్నారు. తనకు మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా నాయకత్వానికి ప్రవీణకుమార్ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. మండలంలోని మహిళలు, రైతులు, విద్యార్థుల రెవెన్యూ సమస్యల పరిష్కారా నికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ **మందుబాబులకు జరిమానా**

పటాన్‌చెరుటౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమాన విధించింది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఏడుగురిని పట్టుకున్నట్లు చెప్పారు. వీరిని బుధవారం సంగారెడ్డి కోర్టులో హాజరు పర్చగా నలుగురికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి జరి మాన, మరో ఇద్దరికి రూ. 1500, ఒకరికి రూ.2 వేలు జరిమాన విధించినట్లు తెలిపారు.

◆ **ఈత మొక్కలు నాటిన అధికారులు**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వనమహోత్సవం కార్యక్ర మంలో భాగంగా బుధవారం సిద్దిపేట పట్టణ పరి ధిలోని నర్సాపూర్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారులు మొక్కలు నాటారు. 100కు పైగా ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ఉపేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు నాయిని చం ద్రం, యోగి, కోరె ఎల్లయ్య, రాములు, గౌడ సం ఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **వేతనాలు చెల్లించేలా చూడాలి**

రాయికోడ్(అందోల్): పెండింగ్ వేతనాలు చెల్లిం చేలా చూడాలని సింగితం, రాయిపల్లి గ్రామాల పంచాయతీ కార్మికులు బుధవారం ఎంపీఓ అంజలీ దేవికి వినతిపత్రం అందజేశారు. సింగితం కార్మికు లకు ఐదు నెలల నుంచి రాయిపల్లి కార్మికులకు 3 నెలల నుంచి వేతనాలు చెల్లించాల్సి ఉందని కార్మిక సంఘం నాయకుడు సత్యయ్య తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తాము వేతనాలు రాక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నామ న్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

◆ **పాముకాటు బాధితుడికి పరామర్శ**

నారాయణఖేడ్: ఖేడ్ మండలం చల్లగిద్ద తండాకు చెందిన నాగ్‌నాథ్ పాము కాటుకు గురై ఖేడ్ ప్రాం తీయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకుని బుధవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యు లను కోరారు. ఆయన వెంట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పరమేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ కౌన్సిలర్ విఠల్ ఉన్నారు.

◆ **ఇళ్ల నిర్మాణాలు వేగిరం చేయాలి**

న్యాల్‌కల్(జహీరాబాద్): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఎం పీడీఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక ఎంపీపీ సమావేశ మందిరం లో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హు లైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.

◆ **సొసైటీలో పేర్లు నమోదు చేయాలి**

జోగిపేట (అందోల్): జోగిపేట కల్లు గీత కార్మిక సొసైటీలో గౌడ కులస్తుల పేర్లు నమోదు చేయాలని బుధవారం జోగుపేట గౌడ కులస్తులు జోగిపేట సొసైటీ అధ్యక్షుడు జనార్దన్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. జోగిపేట గౌడ కులస్తులయమైన తమకు సొసైటీలో ఇప్పటివరకు సభ్యత్వం, పేర్లు నమోదు చేయలేదని తెలిపారు. తక్షణమే అర్హులైన గౌడ కులస్తులకు గీత కార్మిక సొసైటీలో సభ్యత్వం పేర్లు నమోదు చేయాల్సిందిగా కోరారు.

◆ **ఆర్‌అండ్‌బీ అధికారుల పర్యటన**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సి పాలిటీ పరిధిలోని రేడియల్ రోడ్లను ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ బుధవారం పరి శీలించారు. తెల్లాపూర్ ముఖద్వారం సమీపంలోని బ్యాంకు వద్ద రోడ్డుపై మురుగునీరు నిలుస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. రోడ్డుపై నీరు ఎందుకు నిలుస్తుందని అధికారులను అడిగి తెలుసు కున్నారు. సమస్య పరిష్కారానికి ఆయన అధికారు లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

◆ **విద్యారంగ సమస్యలపై పోరాటం**

కంగ్టి(నారాయణఖేడ్): ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి వచ్చే నెల 5న సంగారెడ్డిలో తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజ యవంతం చేద్దామని టీఎస్‌యూటీఎఫ్ కరప త్రాలు విడుదల చేశారు. కంగ్టిలోని ఉన్నత పాఠ శాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మండల అధ్యక్షుడు మాణిక్యం, కార్యదర్శి అం జయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

◆ **ముందుకొచ్చి.. మరమ్మతులు చేసి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సి పాలిటీ పరిధిలోని రేడియల్ రోడ్లపై పడిన గుంత లకు స్థానికులే మరమ్మతులు చేశారు. కొంతకాలం గా వర్షాలు, భారీ వాహనాల రాకపోకలతో పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతలమయంగా మారాయి. స్థానికులు ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారుల దృ ష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో మంగళ వారం రాత్రి నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రతిని ధులు బిల్డర్ల సహాయంలో రోడ్లకు మరమ్మతులు చేశారు. అధికారులు ముందుకు రాకపోవడంతో తామే స్వయంగా రోడ్లకు మరమ్మతులు చేసు కున్నామని తెలిపారు.

◆ **జీవాల ఆరోగ్యంపై దృష్టి సారించాలి**

రాయికోడ్(అందోల్): జీవాల ఆరోగ్యంపై పోష కులు దృష్టి సారించాలని మండల పశువైద్యాధికారి పాండ్యన్ సూచించారు. మండలంలోని ఇందూర్, హుల్గేర గ్రామాల్లో బుధవారం గేదెలకు నీలి నాలుక వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నివా రణకు తమ శాఖ ఆధ్వర్యంలో వివిధ వ్యాధులు జీవాలకు సోకకుండా నిరోధాకి వాక్సిన్‌లు, మం దులు, టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం తో పాటు పశుపోషణ చేపట్టి ఆర్థికంగా ఎదగాలని రైతులు, పోషకులకు సూచించారు.

◆ **చెక్కు అందజేత**

నారాయణఖేడ్: మనూరు మండలం రాయిపల్లికి చెందిన నౌసిన్ బేగంకు రూ.18,500 చెక్కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైంది. బుధవారం ఖేడ్‌లో అందుకు సంబంధించిన చెక్కును లబ్ధిదారు కుటుంబీకులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధా కర్‌రెడ్డి అందజేశారు. కంగి మండలం ఘన్‌పూర్‌కు చెందిన పోచయ్యకు రూ.20 వేలు మంజూరుకాగా చెక్కును డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అందించారు. మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, రాజు, సిద్దారెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్ రావు, మాజీ ఎంపీటీసీలు రాములు, నవాజ్ షరీఫ్ పాల్గొన్నారు.